# ఆశావాహుల ఆశలు గల్లంతు



**నిరాశలో బరిలో దిగాలనుకున్న నాయకులు**
**గుమ్మడిదల మున్సిపాలిటీ కావడంతో**
**వారి ఆశలకు బ్రేక్**
**ఏమిచేయాలో పాలుపోని పరిస్థితి**
**కనిపించని స్థానిక సంస్థల**
**ఎన్నికల కోలాహలం**

**సిరి న్యూస్, గుమ్మడిదల**

గుమ్మడిదల నూతన మున్సిపాలిటీ ఏర్పాటుతో గల్లీ నాయకుల ఆశలు సన్నగిల్లాయి. ప్రస్తుతంగుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోనికి గుమ్మడదల, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అన్నారం గ్రామాలు వస్తాయి. గతంలో ఇక్కడ గ్రామ పంచాయతీ పరిపాలన కొనసాగింది. ప్రస్తుతం మున్సిపల్ ఏర్పాటు కావడంతో కౌన్సిలర్ గా పోటీ చేసి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గత నాయకుల పదవీకాలం పూర్తి కావడానికి సంవత్సర కాలం ఉన్న నాటినుండే రంగంలో ఉండాలనుకున్న నాయకులు తమ వార్డులలో గ్రామాలలో పట్టు సాధించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. మున్సిపల్ ఏర్పాటు కావడంతో ఎన్నికలలో సర్పంచ్, వార్డు మెంబర్ కావాలనుకన్న నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. ప్రస్తుతం మున్సిపాలిటి ఏర్పాటు మూలానా ఇక్కడ కేవలం కౌన్సిలర్ గా మాత్రమే పోటీ చేయవలసిన అవసరం ఉన్నది.

**వార్డు మెంబర్ స్థాయి అభ్యర్థి ఆశ నిరాశ**

తాను వచ్చే ఎన్నికలలో వార్డు మెంబర్ గా పోటీ చేస్తాననుకున్నా నాయకుని ఆశ నిరాశలైనాయి. వార్డు మెంబర్ కు పోటీ చేయాలంటే కేవలం 300 నుండి 400 ఓట్ల వరకు మాత్రమే ఉండేది. అడపాదడపా రెండు వందల 50 వరకు ఓట్లు పోలయ్యేవి కాబట్టి ఆ వార్డులో పట్టున్న నాయకులు గెలిచేవారు కానీ ప్రస్తుతం వార్డు మెంబర్ కు ఎన్నికలు లేకపోవడంతో కౌన్సిలర్ గా పోటీ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేసుకుంటూ వార్డు మెంబర్ అవుతాననుకున్నా నాయకుని ఆశ అడియాశయ్యాయి. కేవలం డబ్బు బలం ఉన్న నాయకులకు మాత్రమే కౌన్సిలర్ గా పోటీ చేయవలసిన పరిస్థితులు వచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాంతం పారిశ్రామిక వాడ ప్రాంతం కావడంతో భారీగా ఖర్చు చేసి గెలవవలసిన పరిస్థితి ఉంటుంది. కిందిస్థాయి కార్యకర్తలకు అవకాశం లేకుండా పోయింది. మున్సిపాలిటీ ఏర్పాటతో సన్న గిల్లిన గల్లి నాయకుల ఆశలు.

**సర్పంచ్ అభ్యర్థికి చిగురించి ఆశలు**

పారిశ్రామిక వాడ ప్రాంతంలో సర్పంచ్ గా పోటీ చేయాలనుకుంటే భారీ బడ్జెట్ తో కూడిన విషయమే. సర్పంచ్ గెలవడంతో పాటుగా ఉన్న ప్యానెల్ వార్డ్ మెంబర్లకు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉండేది కానీ ప్రస్తుతం తాను కౌన్సిలర్ గా మాత్రమే పోటీ చేయవలసిన పరిస్థితి ఉండడంతో కాస్త వారికి ఆశలు చిగురించాయి. సర్పంచ్ కి బదులు కౌన్సిలర్ గా పోటీ చేసే అవకాశాలు కలిసి వచ్చాయి..

ప్రజల్లో కనిపించని ఎన్నికల కోలా హలం ప్రతి గ్రామంలో సర్పంచ్ తో పాటు వాడు మెంబర్లు పోటీలో ఉండడం మూలాన గ్రామాల్లో గల్లీ గల్లీలో ఎన్నికల వాతావరణం వేడివేడిగా ఉండేది కేవలం మున్సిపల్ ఎన్నికలకే పరిమితం కావడంతో చిన్న చిన్న నాయకుల ఆశలు సన్నగిల్లిపోవడంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం కనిపించడం లేదు ఏ పార్టీ నుంచి ఎవరికీ వస్తుందో లేదో అని ఎవరు కూడా అంతగా ఎన్నికల పైన ఆసక్తి చూపినట్లు కనిపించడం లేదు. గతంలో పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామాలలో ఓటర్లకు మంచిగా చేసుకునేందుకు ప్రయత్నించారు కానీ కౌన్సిలర్ గా కొన్ని వార్డులను కలిపి పోటీలో ఉండడం మూలాన ఎవరు కూడా ఎన్నికల పైన ఆసక్తి అంతగా చూపినట్లు కనిపించడం లేదు.

# చదువులతల్లి కల్లూరి చందనారావు

**చిన్ననాటినుంచి వైద్యురాలు కావాలనే తలంపు**
**అకుంఠిత దీక్షతో మెడిషన్‌లో ర్యాంకు సాధించి,**
**ఐదేళ్లు కష్టపడి చదివి వైద్యవిద్య పూర్తి**
**నేడు ఎంబిబిఎస్ పట్టాను అందుకుంటున్న చందనారావు**

**శివ్వంపేట ఏప్రిల్ 3 ( సిరి న్యూస్)**



మధ్యతరగతి కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్ననాడు వైద్యురాలు కావాలన్న కలలను దృఢమైన సంకల్పం పూర్తి చేసి నేడు ఎంబిబిఎస్ పట్టాను అందుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కథనం. శివంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరు చందనారావు తల్లిదండ్రులు కల్లూరి హనుమంతరావు కీర్తన. చందనారావు. చందనారావు చిన్ననాటి నుంచి చదువులో చురుకుగా ఉండేది. ప్రాథమిక విద్యను సుచిత్రలోని సెయింట్ అంథోనీ పాఠశాలలో పూర్తి చేసింది. ఆతర్వాత పదవతరగతి వరకు గుండ్ల పోచంపల్లి గ్రామ శివారులో ఉన్న డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో చదివింది. 10వ తరగతి మంచి ప్రతిభ కనబరిచి ఏ గ్రేడ్‌తో ఉత్తీర్ణురాలైంది. ఆతర్వాత కూకట్పల్లిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేశారు. ఆ సమయంలో తన చిన్ననాటి డాక్టర్ కలను నిజం చేసుకునేందుకు అకుంటిత దీక్షతో ఎంసెట్‌కు ప్రిపేయ్యింది. ఆతర్వాత మెడిషన్‌లో ర్యాంకు సాధించి2019నుంచి 2024 వరకు మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో మెడిసిన్ చదివారు. 2024 నుంచి ఏప్రిల్ 3 2025 వరకు హౌస్ సర్జన్ ఇంటెన్షన్ షిప్ పూరి చేసిశుక్రవారం మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా సర్టిఫికెట్ డాక్టర్ చందన రావు అందుకోనున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**హత్నూర ఏప్రిల్ 3 సిరి న్యూస్**



అనారోగ్యాలబారిన పడ్డ నిరుపేదలకు ఆపదలో సిఎంఆర్ఎఫ్ నిధి ఆపన్న హస్తంగా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులు మీనంపల్లి సదానందం అన్నారు. గురువారం మండలంలోని ముచర్ల గ్రామానికి చెందిన షేక్ కాసీమ్ బీ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స కొరకు సిఎంఆర్ఎఫ్‌కు అర్జీ పెట్టుకోగా మంజూరైన రూ:55000 చెక్కును ఆమె భర్త షేక్ బాలేసాబ్కు అందచేసారు. ఈ కార్యక్రమంలో కిషన్ రావు,తాల్క సుధాకర్, దశరథ్, సిహెచ్ రాజు,శ్రీకాంత్, సి హెచ్. శంకరయ్య,రామకృష్ణ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట.ఏప్రిల్ 3 సిరిన్యూస్ః**

(సిరి న్యూస్) సదాశివపేట పట్టణంలోని ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర (సంఘం శరణం గచ్చామి)నాటక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో అనేక ముఖ్యమైన ఘట్టాలను ఈ నాటకంలో వివరించడం జరిగిందని నాటకం నిర్వాహకులను కళాకారులను అభినందించారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బీరయ్య యాదవ్, చింతా సాయి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ మాణిక్, పి అశోక్, పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోం గులూరు ప్రభు, సీనియర్ న్యాయవాది దర్శన్ సామాజిక ఉద్యమ



నాయకులు బాలరాజ్, లక్ష్మయ్య విజయ రావు, బక్కన్న రాజు, సంజీవ రావు, చిత్తారి అనంతయ్య, నాటక ఏర్పాటుకు సహకరించిన దాతలు సుద`ర్శన్, మధుచంద్ర గొల్ల ఆంజనేయులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలు గ్రామాలనుండి సుమారు 500 మంది ఈ నాటకాన్ని వీక్షించారు.